క్లుప్తంగా

ఆర్థిక సాయం



మంగపేట: మండలంలోని బాలన్నగూడెం గ్రామానికి చెందిన లక్ష్మీనర్సు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని రామకృష్ణ సేవాట్రస్టు చైర్మన్ బాడిష నాగరమేష్ బుధవారం పరామర్శించి రూ.4000ల ఆర్థిక సాయం అందజేశారు. ట్రస్టు వైస్ చైర్మన్ బాడిష నవీన్, సభ్యులు గుమ్మల వీరస్వామి, కొమరం శివాజీ, గట్టిపల్లి అర్జున్, చౌళం బాబు, గ్రామస్తులు పొదెం రాంబాబు, పాయం పూర్ణ చందర్‌రావు, కబ్బాక బాబు, తోలెం స్వామి, యాలం నవీన్, దమ్మరి సాయి, కుర్సం బన్నీ, వట్టం రవీందర్, తెలగాని నాగరాజు, యగ్గడి అర్జున్, జబ్బ నరేష్, కోరం రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

కాంటాల కోసం పడిగాపులు



గోవిందరావుపేట: మండలంలోని సోమలగడ్డ గ్రామంలో కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యం కాంటాల కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గనపాక సుధాకర్ అన్నారు. బుధవారం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. అధికారులు, ప్రభుత్వం ఎలక్షన్ బీజీలో రైతులను పట్టించుకోవడం లేదని వాపోయారు. 20 రోజుల నుంచి ధాన్యాన్ని ఆరబోస్తూ రాత్రి, పగలు అని తేడా లేకుండా రాశుల వద్ద కాపలకాస్తూ రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నాలుగు రోజులుగా వాతావరణంలో మార్పులు రావడంతో రైతులు ఆదోళన చెందుతున్నారన్నారు. త్వరగా కాంటాలు పెట్టాలని కోరారు. కందాల వెంకన్న, జగన్ మోహన్‌రావు, సాంబశివరావు, రమేష్, రాజమ్మ, సంధ్య, ప్రమీల,రమ తదితరులు పాల్గొన్నారు.

'గిరిజనేతరులకు ఓటు హక్కులేదు'

మంగపేట: ఏజెన్సీ ప్రాంతంలోని షెడ్యూల్డ్ ఏరియాలోని ఎస్సీ, బీసీ, ఓసీ కులాల గిరిజనేతరులకు ఓటు హక్కులేదని మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన ప్రాంతాలపై ఎవరికి హక్కు ఉంటుందో అధికారులకు తెలియదా అని ప్రశ్నించారు. దేశంలో ఎక్కడైనా నివసించే హక్కు, ఆస్తి సంపాదించుకోవడానికి ప్రతి ఒక్కరికీ హక్కు ఉందని తెలిపారు. గిరిజనులకు మాత్రం గిరిజన ప్రాంతాలపై ఆర్టికల్ 19(05) క్లాజ్ డీ, ఈ ప్రకారం గిరిజనులకు మాత్రమే ఆ హక్కు ఉందని గిరిజనేతరులకు లేదని వివరించారు.

మతతత్వ పార్టీలను ఓడించాలి



ములుగు: రాష్ట్రంలో మతతత్వ పార్టీలను ఓడించాలని భారత్ బచావో జాతీయ ఆర్గనైజర్ డాక్టర్ గోపినాథ్ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్టీయూ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలను ఓడించి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధన 1350 మంది ప్రాణత్యాగాలు చేశారని అన్నారు. ఆశయ సాధనలో భాగంగా బీఆర్ఎస్ ప్రభుత్వం మూలాలను వదిలి నిరంకుశ పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ఒక్కటిగా పనిచేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని అన్నారు. ఆయన వెంట తుడుందెబ్బ నాయకులు ఉన్నారు.

మహిళల భద్రతకు ప్రభుత్వం పెద్దపీట



ములుగు: మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి



వెంకటాపురం(ఎం): అభివాదం చేస్తున్న నాగజ్యోతి, పక్కన శ్రీనివాస్‌రెడ్డి

- ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

ములుగు: మహిళల భద్రతకు బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఆ పార్టీ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని లీలాగార్డెన్‌లో బుధవారం నిర్వహించిన మహిళ ఆత్మీయ సమ్మేళనం ఎంపీపీ గంద్రకోట శ్రీదేవిసుధీర్‌యాదవ్ అధ్యక్షతన నిర్వహించగా పోచంపల్లి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళల సంక్షేమం, సాధికారత, భద్రతకు పెద్దపీట వేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, అజ్మీరా ధరంసింగ్, కోగిల మహేష్, గొర్రె సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

వెంకటాపురం(ఎం): ముఖ్యమంత్రి కేసీఆర్ అమలుచేస్తున్న సంక్షేమపథకాలే బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతిని గెలిపిస్తాయని ఆ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి మండల కేంద్రంలో హనుమాన్ టెంపుల్ నుండి చౌరస్తా వరకు రోడ్‌షో నిర్వహించారు. మూడు మండలాల ఇన్‌చార్జ్ సాంబారి సమ్మారావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, సర్పంచ్ మేడబోయిన అశోక్, జెడ్పీటీసీ గై రుద్రమదేవి అశోక్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, నాయకులు పోరిక హర్జినాయక్, పోశాల వీరమల్లు పాల్గొన్నారు.

ఏటూరునాగారం: పల్లెలు అభివృద్ధి చెందాలంటే సీఎం కేసీఆర్ గెలవాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు అన్నారు. బుధవారం మండలంలోని షాపెల్లి గ్రామంలో పలువురు పార్టీలో చేరడంతో వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముల్లకట్ట, ఏటూరునాగారం, తదితర గ్రామాల్లో ప్రచారాన్ని చేపట్టారు. కార్యక్రమంలో తాటి కృష్ణ, వలిబాబా, రాంబాబు, నాయకులు మధు, పద్మ, తిరుపతి పాల్గొన్నారు. 8వవార్డులో రమేష్, బాసాని శేఖర్ తదితర నాయకులు ప్రచారాన్ని చేపట్టారు.

మంగపేట: మండలంలోని బోరునర్సాపురం, మండల కేంద్రానికి చెందిన చెందిన సుమారు 200 మంది వడ్డెర కులస్తులు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకుడు తాటి కృష్ణ ఆధ్వర్యంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు పార్టీలోకి ఆహ్వానించారు.

గోవిందరావుపేట: బీఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతి గెలుపే లక్ష్యంగా చల్వాయి, బుస్సాపూర్ గ్రామాల్లో గోవిందరావుపేట మలిదశ ఉద్యమకారులు బుధవారం ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. బుస్సాపూర్ సర్పంచ్ శ్రీలత, చల్వాయి బీఆర్ఎస్ కమిటీ అధ్యక్షుడు పూర్ణచందర్, చందులాల్, నరేందర్, రాంబాబు, రమేష్, రేండ్ల సంతోష్, దర్మయ్య, శ్యామ్, సంజీవ, ఓదేలు, రాణి, రవి, సంపత్ రెడ్డి, సుమలత ఉన్నారు.

ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారానికి కృషి



ఎస్ఎస్ తాడ్వాయి: సీతక్కకు వినతిపత్రం అందజేస్తున్న ముదిరాజ్ నాయకులు



గోగుపల్లిలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే సీతక్క

- కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సీతక్క

ఎస్ఎస్ తాడ్వాయి: ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సీతక్క అన్నారు. బుధవారం ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామంలోని ఫంక్షన్ హాల్‌లో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు బొల్లు దేవేందర్, నియోజకవర్గ కన్వీనర్ చిటమట రఘు, నియోజక కన్వీనర్ చిటమట రఘు, మత్స్య సహకార సంఘ అధ్యక్షుడు పులుగుజ్జు వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనానికి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లా కేంద్రంలో ముదిరాజ్ కుల సంఘానికి స్థలం కేటాయించి భవనం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ముదిరాజ్‌లు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సీతక్కకు అందజేశారు. మత్స్యశాఖ సంఘం కార్యదర్శి రఘుతో పాటు మరో 50 మంది కార్యవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

నిరుద్యోగులను నిండాముంచిన కేసీఆర్

ఏటూరునాగారం: నిరుద్యోగులను సీఎం కేసీఆర్ నిండా ముంచాడని ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి సీతక్క అన్నారు. బుధవారం దొడ్ల-కొత్తూరు, షాపెల్లి, కొత్తూరు, గోగుపెల్లి ,శివాపూర్, పెద్ద వెంకటాపురం, రాయబంధం, కొమరం భీమ్ నగర్, పక్కా పురం రాంనగర్, లంబాడితండా, రామన్నగూడెం గ్రామాల్లో సీతక్క జోరుగా ప్రచారం నిర్వహించారు. వివిధ పార్టీలకు చెందిన పలువురు సీతక్క సమక్షంలో కాంగ్రెస్‌లో చేరడంతో కండువా కప్పి పార్టీలోకి సీతక్క ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, నియోజకవర్గ కోఆర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

మంగపేట: మండలంలోని కమలాపురానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు గూడబోయిన సురేష్ మరో 20 మంది పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, అభ్యర్థి సీతక్క సమక్షంలో బుధవారం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా నాయకులు తాలూకా సంపత్, భగవాన్‌రెడ్డి, నూతకల రాజేష్ ఉన్నారు.

ఆదివాసీలను విస్మరించిన ప్రభుత్వం



మాట్లాడుతున్న శ్రావణ్‌కుమార్

మంగపేట: గడిచిన పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదివాసీలను పూర్తిగా విస్మరించిందని ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక సమన్వయకర్త కబ్బాక శ్రావణ్‌కుమార్ ఆరోపించారు. మండలంలోని తొండ్యాలలక్ష్మీపురంలో బుధవారం నిర్వహించిన ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆదివాసీలను విద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాల్లో తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. స్థానిక ఆదివాసీలకు సబ్‌ప్లాన్ ద్వారా వచ్చిన నిధులను పక్కదారి మళ్లిస్తున్న ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న సమస్యలను మాత్రం పరిష్కరించడం లేదన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని సమస్యలన్నింటిని పరిష్కరించాలని, ఐటీడీఏలను నిర్వీర్యం చేసే ప్రయత్నాన్ని విరమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోరం కిరణ్, గొడ్డె జగన్, యలగొండ రమేష్, తల్లడి అంజి, కల్తి మల్లేష్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

ఓటు ఫ్రం హోం



పోలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

రేగొండ: దివ్యాంగులు, వృద్ధులు ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు వినియోగించుకోవడానికి రేగొండ మండలంలో 32 మంది దరఖాస్తు చేసుకున్నారు. కాగా బుధవారం 16 మంది ఇళ్ల వద్దకు పోలింగ్ సిబ్బంది వెళ్లినట్లు ప్రొసిడింగ్ ఆఫీసర్ శ్రీనివాస్ తెలిపారు. వీరిలో 14 మంది ఓటు హక్కు వినియోగించుకోగా మిగతా వారికి గురువారం పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఓటమి భయంతోనే దాడులు



మాట్లాడుతున్న రాఘవరెడ్డి

మల్హర్: అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి భయంతోనే కాంగ్రెస్ నాయకులు భౌతిక దాడులకు దిగుతున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి ఆరోపించారు. మండలంలోని తాడిచర్లలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాఘవరెడ్డి మాట్లాడారు. మహాముత్తారం మండలం బీఆర్ఎస్ నాయకుడు, మాజీ జెడ్పీటీసీ మండల రాజిరెడ్డిపై కాంగ్రెస్ నాయకుడు బక్కరావు హత్యాయత్నానికి ప్రయత్నించాడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. దానిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షుడు గోనె శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్ చెప్యాల రామరావు, వైస్ చైర్మన్ మల్క ప్రకాశ్‌రావు, మండల నాయకులు కోట రవి, ఎండీ తాజోద్దీన్, వాల యాయదగిరిరావు, ఎంపీటీసీ రావుల కల్పన మొగిళి, మండల అధికార ప్రతినిధి, కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థాన డైరెక్టర్ బండి రాజయ్య, మధుసూదన్‌రావు, రవి, మల్లేష్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఆందోళన



కాటారం: ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

కాటారం: మహాముత్తారం మండలం మీనాజీపేటలో జరిగిన పరస్పర దాడుల నేపథ్యంలో మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన చేపట్టారు. బంద్ పిలుపును పురస్కరించుకొని మండల కేంద్రంలోని వాణిజ్య, వ్యాపార, వర్తక సముదాయాలు, ప్రైవేటు పాఠశాలలను మూసివేయించారు. ప్రధాన కూడలిలో జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. కొంత సమయం తర్వాత పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రధాన కూడలికి చేరుకొని తమ ప్రచారం వాహనంలో నిలబడి మాట్లాడటానికి ప్రయత్నించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులు ఒకే చోట ఉండటంతో కొంత ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకొంది. సీఐ రంజిత్‌రావు, ఎస్సై అభినవ్ తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని రెండు వర్గాలను అక్కడి నుండి పంపించివేశారు.

మహాముత్తారం: మండలంలోని నల్లగుంటవీ ఎనాజీపేట సమీపంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల పరస్పర దాడుల సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మండలకేంద్రంలో బంద్‌పిలుపునిచ్చి షాపులు మూసివేయించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దర్గయ్య, తాటి లచ్చయ్య, గుంపు రామయ్య ఉన్నారు.

మహదేవపూర్: మీనాజీపేటలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల దాడుల నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు బంద్‌కు పిలుపునిచ్చారు. దీంతో బీఆర్ఎస్ నాయకులు వచ్చి తమ నాయకుడు మాజీ జెడ్పీటీసీ మండల రాజిరెడ్డిపై దాడి చేసి బంద్‌కు పిలుపునివ్వడం సరికాదని షాపులను తెరిపించారు. ఇరు నాయకుల వద్ద ఘర్షణ వాతావరణం ఏర్పడటంతో పోలీసులు వచ్చి కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులను పోలీస్‌స్టేషన్‌కు తరలించి వేర్వేరుగా కౌన్సిలింగ్ ఇచ్చారు.

నిరుద్యోగులకు నిరాశే..

వాజేడు: తెలంగాణ రాష్ట్ర ఏర్పడినా ఆదివాసీ నిరుద్యోగులకు నిరాశ మిగిలిందని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి అన్నారు. మండల పరిధిలోని మొరుమూరులో బుధవారం గోండ్వానా సంక్షేమ పరిషత్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏజెన్సీలో 29 శాఖలు ఉన్నప్పటికీ ఏ ఒక్క శాఖలో 100 శాతం ఆదివాసీ నిరుద్యోగులతో నింపలేదన్నారు. ఇంత వరకు డీఎస్సీ నిర్వహించకపోవడంతో ఆదివాసీ బిడ్డలు నిరుద్యోగులుగా ఉన్నారన్నారు. గిరిజన ప్రత్యేక డీఎస్సీని నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పూనెం ప్రతాప్, తిరుపతి, శివ, సతీష్, భాను తదితరులు ఉన్నారు.

పోగొట్టుకున్న పర్సు అప్పగింత



పర్సు అందజేస్తున్న కిరణ్

రేగొండ: పోగొట్టుకున్న పర్సును బాధితురాలికి అప్పగించినట్లు కానిస్టేబుల్ కిరణ్ సింగ్ తెలిపారు. కానిస్టేబుల్ తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం సాయంత్రం అడవి కమలాపూర్‌కు చెందిన రేగళ్ల నాగదేవి రేగొండ బస్టాండ్ దగ్గర బస్‌కోసం వేచి చూసే క్రమంలో పర్సు పడిపోయింది. విధుల్లో భాగంగా అటు వైపు వెళ్తున్న క్రమంలో పర్సు దొరకగా వివరాలు సేకరించి బాధితురాలికి అప్పగించారు. దీంతో కానిస్టేబుల్ కిరణ్‌కు బాధితురాలు కృతజ్ఞతలు తెలిపారు.

పొగాకు వినియోగంతో దీర్ఘకాలిక సమస్యలు



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ సాయికృష్ణ

శాయంపేట : పొగాకు వినియోగంతో దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సాయికృష్ణ అన్నారు. మండలంలోని మాందారిపేట కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం జాతీయ పొగాకు నియంత్రణ దినోత్సవం సందర్భంగా డీఎంహెచ్ఓ కార్యాలయం, అసంక్రమిత వ్యాధుల సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొగాకు ఉత్పత్తులైన బీడి, సిగరెట్, గుట్కా నమలడం వలన ఊపిరితిత్తులు దెబ్బ తినడమే కాకుండా క్యాన్సర్, దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. స్పెషల్ ఆఫీసర్ మాధవి, సీహెచ్ఓ విద్యాసాగర్, హెల్త్ సూపర్‌వైజర్ రామచందర్, సోషల్ వర్కర్ నరేష్, సిబ్బంది సుగుణ, నిర్మల, చలపతి, ప్రియాంక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి

- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి



మొగుళ్లపల్లి: మాట్లాడుతున్న గండ్ర వెంకటరమణారెడ్డి

మొగుళ్లపల్లి: నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని అభివృద్ధిని చూసి తనకు ఓటు వేయాలని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం మొగుళ్లపల్లి మండలంలోని ఆకినపల్లి, ఇప్పలపల్లి, పోతుగల్లు, కోర్కిశాల, మొగుళ్లపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజా ఆశీర్వాద యాత్రను మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 30 ఏళ్ల సుదీర్ఘ రాజకీయాల్లో పూర్తి స్థాయిలో ఉన్నానని, సరదా సరదాగా రాజకీయాలు చేయడం కోసం రాలేదన్నారు. భూపాలపల్లి మొదటి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అనేక సమస్యలతో ఈ నియోజకవర్గం ఉండే విషయాన్ని ప్రజలు ఒకసారి గమనించాలన్నారు. ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన తర్వాత ఒక్కొక్కటిగా పూర్తి చేసుకొని ఇప్పుడే ఓ స్థాయిలోకి చేరుకున్నామన్నారు. రైతులకు పంట పెట్టుబడి సాయం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్న ఏకైక నాయకుడు కేసీఆర్ అన్నారు. వైద్య రంగంలో గణనీయమైన అభివృద్ధి జరగాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, గ్రామాల్లో సబ్ హెల్త్ సెంటర్లలో ఏర్పాటు చేసి ఆరోగ్య తెలంగాణగా ఈ రోజు రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచినట్లు తెలిపారు. నీళ్ల, నిధులు నియామకాల కోసం సాధించిన తెలంగాణలో గడిచిన పదేళ్లలో ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. ధరణి తీసుకువచ్చి రైతు భూముల సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. మన ఊరు-మనబడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. అలాగే తిరిగి మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడితే చేపట్టే కార్యక్రమాలను వివరించారు. విజ్ఞులైన ప్రజలు ఒక్కసారి ఆలోచించి కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యార సుజాతసంజీవరెడ్డి, జెడ్పీటీసీ జోరుక సదయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ కోడారి రమేష్, వైస్ ఎంపీపీ పోల్నేని రాజేశ్వర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు పాల్గొన్నారు.



మొగుళ్లపల్లి: ప్రచారం చేస్తున్న వెంకటరమణారెడ్డి

బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

భూపాలపల్లి రూరల్: బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతూ.. మున్సిపల్ పట్టణంలోని సుభాష్‌కాలనీలో 17వ వార్డు కౌన్సిలర్ ముంజపల్లి మురళి, 16, 29వ వార్డుల ఇన్‌చార్జ్‌లు బైరెడ్డి లక్ష్మారెడ్డి, అల్లూరి కుమార్‌ల ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను, పార్టీ మేనిఫెస్టోను కాలనీవాసులకు వివరిస్తూ.. బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో అర్బన్ బీసీ సెల్ అధ్యక్షుడు చుక్క బాలరాజుగౌడ్, నాయకులు రమేష్, గోగుల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కట్ల నరసింహచారి, దాసరి బ్రహ్మారెడ్డి, భాస్కారి సత్యనారాయణ, సునీత, అనిత తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలి

శాయంపేట : భూపాలపల్లి జయశంకర్ జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ స్టేడియంలో ఈనెల 24వ తేదీన నిర్వహించనున్న బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోరుతూ నిర్వహించనున్న ఈ సభకు మండలంలోని ప్రజలు, కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



భూపాలపల్లి రూరల్: ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



శాయంపేట: మాట్లాడుతున్న మనోహర్ రెడ్డి

రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే..



పెన్షనర్లతో సమావేశమైన భద్రాచలం కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య

భద్రాచలం: రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, తప్పకుండా పెన్షనర్ల సమస్యను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని భద్రాచలం కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య అన్నారు. భద్రాచలంలో బుధవారం ఆయన ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు జోరుగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో రిటైర్ అయిన ఉద్యోగులను కలిసి పొదెం వీరయ్య ఓట్లను అభ్యర్థించారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి నెలా ఒకటో తేదీనే పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం తాతుగుడి సెంటర్, వివిధ కాలనీలలో ప్రచారం జరిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ భద్రాచలం అధ్యక్షుడు జి.భూషణ్ రావు, కార్యదర్శి జి.వెంకన్న, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎంఏ ఖాదర్, అరకు మాజీ ఎమ్మెల్యే స్వామి, కాంగ్రెస్ టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిరాల రవికుమార్, రాజు పాల్గొన్నారు.

చేరికలు..

చర్ల: మండలంలోని పెదమిడిసిలేరు గ్రామపంచాయతీలోని గీసరెల్లిలో మంగళవారం 20 కుటుంబాల వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యాక్రమంలో పార్టీ టీపీసీసీ సభ్యుడు నల్లపు దుర్గాప్రసాదరావు వీరికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌లో తమకు ఒరిగింది ఏమీ లేదని, కాంగ్రెస్‌లో మేలు జరుగుతుందని భావిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో నల్లూరి నగేష్, చిట్టిబాబు, సోడి గోపాల్, శ్యామల శ్రీధర్, శ్యామల గోవింద్ పాల్గొన్నారు.

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
డి. గణేష్ బాబు (S.R): 9490002099, 7997958188
పి.చంద్రశేఖర్ (A.C.O): 8074606274